తెలంగాణ
# జీవగడ్డ

ఆదివారం 30.08.2026

ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ | డిజిటల్ పత్రిక | TELANGANA JEEVAGADDA | సంపుటి : 1 | సంచిక: 143


## తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకుంటాం



➤4..

## సీజనల్ వ్యాధులను
# తేలికగా తీసుకోవద్దు

- ఫీవర్ సర్వేలను సమర్థవంతంగా నిర్వహించాలి
- ప్రభుత్వ హాస్పిటళ్లలో మందులు, టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచాలి
- ఐఎల్ఐ, స్వైన్‌ఫ్లూ కేసులపై అప్రమత్తంగా ఉండాలి
- మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్, ఆగస్టు 29:** సీజనల్ వ్యాధులపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో సీజన్ వ్యాధుల పరిస్థితిపై ఆరోగ్య శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియా, చికన్‌గున్యా కేసులు తగ్గుముఖం పట్టాయన్నారు. గతేడాదితో పోలిస్తే డయేరియా, డిసెంట్రీ కేసులు కూడా తక్కువగా నమోదు అయినట్లు తెలిపారు. టైఫాయిడ్ కేసులు స్వల్పంగా పెరిగాయన్నారు. కేసులు పెరుగుతున్న జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. ఫీవర్ సర్వేలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి జ్వరం కేసును పర్యవేక్షించి.. అవసరమైన

(మిగతా 4 లో..)

## ఎమ్మెల్యే అంటే..
# భయమే లేదు

ఖైరతాబాద్ డబుల్ బెడ్ రూంల లక్కీ డ్రాలో ప్రోటోకాల్ రగడ నెలకొంది. ప్రోటోకాల్ పాటించకపోవడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆగ్రహం



### అధికారులపై ఎమ్మెల్యే దానం నాగేందర్ ఫైర్

**ఖైరతాబాద్ :** ఎమ్మెల్యే వచ్చే వరకు ఆగలేరా..? మీ ఇష్టం వచ్చినట్టు మీరు చేసుకుంటే ఎమ్మెల్యే ఉండి ఎందుకు..? మీ దృష్టిలో ఎమ్మెల్యేకు గౌరవం ఉందా.. లేదా..? మీరే పిలుచుకోండి ప్లాట్లు ఇచ్చుకోండి.. అని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అధికారులపై ఫైర్ అయ్యారు. ఖైరతాబాద్ డబుల్ బెడ్ రూంల లక్కీ డ్రాలో ప్రొటోకాల్ వివాదం నెలకొంది. అధికారులు ఎమ్మెల్యే దానం రాకముందే లక్కీ డ్రా కార్యక్రమం ప్రారంభించారు. తాను వచ్చే లోపే గృహ లక్ష్మి లక్కీ డ్రా ప్రారంభించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేజ్‌పై నుంచి వెళ్లిపోతున్న దానం నాగేందర్‌ను ఓ అధికారి సార్ ఒక నిమిషం అని అడుగగా.. ఏం మాట్లాడుతున్నవ్.. మీకు సిగ్గుండాలి అసలు.. అధికారులకు మర్యాద లేదు.. అసలు భయం లేకుండా అవుతుంది. ఎమ్మెల్యే అంటే, ప్రొటోకాల్ అంటే భయం లేకుండా అయింది. ఇక్కడ ప్లాట్ల కోసం అప్లై చేసిన వాళ్లు ఎవరైతే ఉన్నరో ఎవరికీ రాకపోయినా నా దగ్గరికి రండి.. అందరికీ ప్లాట్లు రాక పోతే అధికారుల గల్లా పట్టి ఒక్కొక్కరికి ఇల్లు ఇప్పిస్తానంటూ కార్యక్రమం మధ్యలోనే వెళ్లిపోయారు.

## యానాం రేవులో
# భారీ ధర పలికిన పులసలు

### 1.3 కిలోలకు రూ.31,500 ధర



4లో..

ఉభయ గోదావరి జిల్లాల్లో పులస చేపల సీజన్ మొదలైంది. తాజాగా మత్స్యకారుల వలకు చిక్కిన రెండు పులస చేపలు వేలంలో రికార్డు ధర పలికాయి. యానాం రేవులో జరిగిన వేలం పాటలో ఈ రెండు చేపల ను కలిపి ఓ మహిళ ఏకంగా రూ.31, 500కు కొను గోలు చేశారు.

## వైఎస్ జగన్‌కు వెన్నుపోటుదారుడు
# సజ్జల రామకృష్ణా రెడ్డే



4లో..

# నేడే నీట్ పీజీ పరీక్ష..

### హైదరాబాద్‌లో ఎంబీబీఎస్ విద్యార్థిని ఆత్మహత్య

**హైదరాబాద్, ఆగస్టు 29:** నగరంలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో విషాదం నెలకొంది. నీట్ పీజీ అభ్యర్థిని ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని అపరాజిత హాస్టల్‌లో ఉంటూ నీట్ పీజీకి ప్రిపేర్ అవుతున్న యువతి విషం తాగి బలవన్మరణానికి పాల్పడింది. ఆదివారం నీట్ పీజీ పరీక్ష అనగా.. మనస్తాపంతో కర్నూలుకు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని యశ్విత ప్రాణాలు తీసుకుంది. గత ఆరు నెలలుగా యువతి హైదరాబాద్‌లో ఉంటూ 'నీట్ పీజీ' పరీక్షకు ప్రిపేర్ అవుతోంది. మృతురాలు కర్నూలుకు చెందిన ప్రముఖ వ్యాపారి రామ్మోహన్ రెడ్డి ఏకైక కుమార్తె.సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి



తరలించారు. విద్యార్థిని మృతిపై కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఒక్కగానొక్క కూతురు మృతితో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరీక్షల మానసిక ఒత్తిడే యువతి ఆత్మహత్యకు కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు.

## ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాలు
# సహకరించాలి

ధర్మపురి క్షేత్రంలోని ఉగ్ర నరసిం హస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, ఆలయ అభివృద్ధిలో భాగంగా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు తీసు కొని అమలు చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఉన్న ఉగ్ర నరసింహ స్వామి దేవాలయం పునర్ నిర్మాణంపై సమీక్ష సమావేశం శనివారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రజాభిప్రాయ సేకరణ, సమీక్ష సమావేశం నిర్వహించారు.

3లో..



- అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకుంటాం
- పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా సౌకర్యాలు
- గోదావరి పుష్కరాలకు మరో 40కోట్ల రూపాయలు
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

# చదువులతో పాటు క్రీడలు అవసరమే

**గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తేవడమే ప్రభుత్వ లక్ష్యం**

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల, ఆగస్టు 29( జీవగడ్డ )**



విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమైనని, గ్రామీణ ప్రాంతాల్లోని మెరుగైన క్రీడాకారులను వెలుగులోకి తేవడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శనివారం హాకీ దిగ్గజం, భారతరత్న మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న జాతీయ క్రీడా దినోత్సవం--2026 సందర్భంగా జగిత్యాల స్వామి వివేకానంద మినీ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇటీవల పదవీ విరమణ పొందిన వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వ ప్రసాద్‌ను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హాకీ దిగ్గజం, భారతరత్న మేజర్ ధ్యాన్‌చంద్ క్రీడా రంగానికి అందించిన సేవలు మనందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. చదువులతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, క్రీడలు కేవలం పతకాలు సాధించడానికి మాత్రమే కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వాన్ని క్రీడలు నేర్పిస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడా మైదానాల ఏర్పాటు, ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. జగిత్యాల మినీ స్టేడియంలో బాస్కెట్‌బాల్ కోర్టు పూర్తి చేసేందుకు రూ.10 లక్షలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, ఇది జగిత్యాల జిల్లా క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇండోర్ స్టేడియంను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జగిత్యాల నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఏదో ఒక క్రీడలో తప్పనిసరిగా పాల్గొనాలని, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, డీవైఎస్‌ఓ రవి బాబు, కౌన్సిలర్ అరవ లక్ష్మీరాజు, టీ ఎన్జీవో అధ్యక్షులు నాగేందర్, జిల్లా రెవెన్యూ అధ్యక్షులు వకీల్, యూత్ నాయకులు జంగిలి శశి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుందారంలో జిల్లా అదనపు కలెక్టర్ పర్యటన



**జైపూర్ ఆగస్టు 29(జీవగడ్డ):**

జైపూర్ మండలంలోని కుందారం గ్రామ పంచాయతీని జిల్లా అదనపు కలెక్టర్ శనివారం విస్తృతంగా సందర్శించారు. పర్యటనలో భాగంగా 'జలసిరి' పథకం కింద చేపడుతున్న ఫామ్ పాండ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల నాణ్యత, పురోగతితో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలోని రిజిస్టర్లు, రికార్డులతో పాటు ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా ప్రచురణ, నమోదు ప్రక్రియను తనిఖీ చేసిన ఆయన, జాబితాలో పేరు లేని అర్హులైన ప్రజలంతా వెంటనే బిఎల్‌ఓలను సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే పంచాయతీ కార్యదర్శితో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీపతి బాబురావు, సర్పంచ్ కుక్కల వినోద కిష్టయ్య, ఏపీవో బాలయ్య, పంచాయతీ కార్యదర్శి, టీఏలు తదితర అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన



**జైపూర్, ఆగస్టు 29 (జీవగడ్డ):**

జైపూర్ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 51 శాతం ఫిట్‌మెంట్‌తో రెండవ వేతన సవరణను తక్షణమే అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న 6 డీఏలను వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయులందరికీ సమర్థవంతమైన ఆరోగ్య పథకాన్ని వర్తింపజేయడంతో పాటు రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలన్నింటినీ వెంటనే చెల్లించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల రాజేందర్ రెడ్డితో పాటు మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరీంనగర్ డంప్‌యార్డ్‌ను వెంటనే తరలించాలి

**నగర ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ పాలకులకు పట్టింపు లేదు**

**తెలంగాణ రక్షణ సేన నేత గుంజపడుగు హరిప్రసాద్**

**తెలంగాణ జీవగడ్డ : కరీంనగర్**



కరీంనగర్ పట్టణానికి సంబందించిన డంపింగ్ యార్డ్ తరలించాలని కరీంనగర్ నగర పాలక సంస్థ కార్యాలయం ముందు శనివారం రోజున తెలంగాణ రక్షణ సేన జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కరీంనగర్ నగర ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర ఇబ్బందిగా మారిన డంప్‌యార్డ్‌ను వెంటనే నగరానికి దూరంగా తరలించాలని డిమాండ్ చేశారు. ప్రతి రోజు వివిధ డివిజన్ల నుండి దాదాపు నూట యాభై మెట్రిక్ టన్నుల చెత్త వస్తుందని,ఇప్పటికే డంపింగ్ యార్డ్ లో నాలుగున్నర లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయి ఉందని, పరిసర ప్రాంత ప్రజలతో పాటు కరీంనగర్‌లో సగం భాగం ప్రజలు దుర్వాసన, పొగ, దోమలు, కాలుష్యం వంటి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పాలన వర్గం అధికారం చేపట్టిన వెంటనే డంప్‌యార్డ్ సమస్యను తీరుస్తామని కేంద్ర మంత్రులు చెప్పినప్పటికీ పరిష్కారం ఇంకా చూపలేకపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం డంప్‌యార్డ్‌ను తరలించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించిన పురోగతి లేదని కనీసం ఇప్పటికైనా డంపింగ్ యార్డ్ తరలింపు పక్రియ వేగవంతం చేసి, నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేశారు. కరీంనగర్ డంప్‌యార్డ్‌ను వెంటనే నగరానికి దూరంగా తరలింపు ప్రక్రియ చర్యలు తీసుకోవాలని, పేరుకుపోయిన చెత్తను శాస్త్రీయ పద్ధతిలో పూర్తిగా తొలగించి డంప్‌యార్డ్ వల్ల ప్రజలకు కలుగుతున్న ఆరోగ్య, పర్యావరణ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఉ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ లింగంపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి మేకల తిరుపతి, మానకొండూరు నియోజకవర్గం ఇన్చార్జి చెన్నమల్ల చైతన్య, బీసీ విభాగం అధ్యక్షులు శ్రీరాముల రమేష్, ఆదివాసీ విభాగం అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, బాసవేణి రాజేందర్, ధీటి రమేష్, మడిపల్లి వినీత్, లింగంపల్లి శ్రీనివాస్, కొత్తూరు రఘు, ఎండి హుస్సేన్, నూతి సాయి చరణ్, ఎండి రజి, బి రాజు,విద్యాసాగర్, సూత్రాల రాజన్నా, అభిరామ్, పిన్నింటి సంగీతారెడ్డి, ఎండి సల్మా, పొన్నం శిరీష,జంగా అపర్ణ, కొలిపాక గౌతమి, కుతాడి రజిత, కుసుంబ మంజులా రెడ్డి, కొరిమి పద్మ పాల్గొన్నారు.




**ధర్మపురి క్షేత్రంలోని ఉగ్ర నరసిం హస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, ఆలయ అభివృద్ధిలో భాగంగా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు తీసు కొని అమలు చేస్తామని రాష్ట్ర సాం ఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉన్న ఉగ్ర నరసింహ స్వామి దేవా లయం పునర్ నిర్మాణంపై సమీక్ష సమావేశం శనివారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రజాభిప్రాయ సేకరణ, సమీక్ష సమావేశం నిర్వహించారు. సమా వేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్, రాష్ట్ర దేవాదాయ శాఖ కమి షనర్ హనుమంతరావు, జగిత్యాల జిల్లా గంథ్రాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల అడిష నల్ కలెక్టర్ రాజా గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ధర్మపురి ఆల య ఈవో శ్రీనివాస్‌తో పాటు ధర్మ పురి మున్సిపల్ కౌన్సిలర్లు, ధర్మపురి బ్రాహ్మణులు తదితరులు పాల్గొ న్నారు.**

# ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాలు సహకరించాలి




**అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకుంటాం**

**పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా సౌకర్యాలు**

**గోదావరి పుష్కరాలకు మరో 40కోట్ల రూపాయలు**

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి, ఆగష్టు 29(జీవగడ్డ) :**

ధర్మపురి క్షేత్రంలోని ఉగ్ర నరసిం హస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, ఆలయ అభివృద్ధిలో భాగంగా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు తీసు కొని అమలు చేస్తామని రాష్ట్ర సాం ఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉన్న ఉగ్ర నరసింహ స్వామి దేవా లయం పునర్ నిర్మాణంపై సమీక్ష సమావేశం శనివారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రజాభిప్రాయ సేకరణ, సమీక్ష సమావేశం నిర్వహించారు. సమా వేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్, రాష్ట్ర దేవాదాయ శాఖ కమి షనర్ హనుమంతరావు, జగిత్యాల జిల్లా గంథ్రాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల అడిష నల్ కలెక్టర్ రాజా గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ధర్మపురి ఆల య ఈవో శ్రీనివాస్‌తో పాటు ధర్మ పురి మున్సిపల్ కౌన్సిలర్లు, ధర్మపురి బ్రాహ్మణులు తదితరులు పాల్గొ న్నారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని దేవాలయాల అభివృ ద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న అన్ని ఆల యాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు కేటాయించాల ని అన్నారు.బాసర, కాళేశ్వరం, భద్రాచలంతో ధర్మపురి క్షేత్రం అభివృద్ధికి ముఖ్యమంత్రి నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఆగమ శాస్త్రం ప్రకారం ధర్మపురిలోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయాన్ని పున ర్నిర్మాణం చేస్తామని తెలిపారు.పు నర్ నిర్మాణం కోరకు ప్రభుత్వం 10కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు. ధర్మపురిలోని యోగ







నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కేంద్రం పరిధిలో ఉన్న నేపథ్యంలో మొదట ఉగ్ర నరసింహ స్వామి ఆ లయ పునర్నిర్మాణం చేస్తున్నట్లు మంత్రి వివరించారు.ధర్మపురి అగ్ర హారం బ్రాహ్మణులు, వేద పం డితులతో పాటు పట్టణ ప్రజల అభిప్రాయాలను తీసుకొని ముం దుకు సాగుతామని ఆలయ అభి వృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయా లని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపు నిచ్చారు.పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ఆలయాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తామ ని మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలకు ధర్మపురి నియో జక వర్గానికి ఇప్పటికీ ప్రభుత్వం 117 కోట్లు కేటాయించింది మంత్రి తెలి పారు.40 కోట్లు బైపాస్ రోడ్లు, పు ష్కర ఘాట్ల నిర్మాణానికి ప్రభు త్వం నుండి నిధులు విడుదలకానున్న యని మంత్రి తెలిపారు. దేవా దాయ శాఖ కమిషనర్ హను మం తరావు మాట్లాడుతూ ధర్మపురి లోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణం 10 కోట్లతో చేప డుతున్నట్లు వివరించారు. ప్రస్తు తం ఉన్న యోగానరసింహ స్వామి ఆలయ ప్రతిష్టకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. స్థపతి ప్రసాద్ ఈ సందర్భంగా పునర్నిర్మాణ వివరా లను వివరించారు.

# వైఎస్ జగన్‌కు వెన్నుపోటుదారుడు సజ్జల రామకృష్ణా రెడ్డే

### మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

**మాజీ పార్లమెంట్ సభ్యుడు విజయ సాయిరెడ్డి వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, వైసీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామ కృష్ణారెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పార్టీలో ప్రస్తుతం నంబర్-2 వైఎస్ జగన్, నంబర్-1 సజ్జల రామకృష్ణారెడ్డి అని ఆరోపించారు.**

**అమరావతి :** మాజీ పార్లమెంట్ సభ్యుడు విజయ సాయిరెడ్డి వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, వైసీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామ కృష్ణారెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పార్టీలో ప్రస్తుతం నంబర్-2 వైఎస్ జగన్, నంబర్-1 సజ్జల రామకృష్ణారెడ్డి అని ఆరోపించారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన బహిరంగ లేఖలో అనేక సంచలన, ఆసక్తికర వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. వైఎస్ జగన్‌కు సజ్జల వెన్నుపోటు పొడుస్తూ ఆయనకు తెలవకుండా టీడీపీతో కలిసి ఎలా పని చేయాలో , ఏ కేసులూ లేకుండా ఎలా చేసుకోవాలో అక్కడ ఉన్న కోటరీ నాయకుడికి తెలిసినంత మరెవరికి తెలియదని సజ్జల రామకృష్ణారెడ్డిపై ఆరోపణలు చేశారు. నమ్మక ద్రోహి అంటూ తనపై సజ్జల సోషల్ మీడియాలో దుష్ప్రచార పోస్టులపై విజయ సాయిరెడ్డి స్పందించారు. తాను నమ్మక ద్రోహినే అయితే ఆనాడే సజ్జల మాదిరిగా కాంగ్రెస్‌తో సంది చేసుకుని, సీబీఐ, ఈడీ చార్జిషీట్‌లో నా పేరు లేకుండా చేసుకునేవాడిని, జగన్‌కు నమ్మక స్తుడిని అనే ఒకే ఒక్క కారణంగా జగన్‌గారితో పాటు ప్రతి చార్జిషీట్‌లో నన్ను ఏ-2గా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేర్చిందని అన్నారు. జగన్ 16 నెలలు జైల్లో ఉంటే తనను 15 నెలలు జైల్లో పెట్టారని, నమ్మక ద్రోహం నా రక్తంలో ఉంటే అప్పుడే అప్రూవర్‌గా మారేవాడినని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల తరువాత తనకు సంబంధం లేని లిక్కర్ స్కామ్‌లో తనను ఏ-5గా, సీపోర్టు కేసులో ఏ-2గా చేర్చారని తెలిపారు. గడిచిన రెండున్నర ఏళ్ల టీడీపీ పాలనలో సకలశాఖ మంత్రి ( సజ్జల ) పేరు మాత్రం ఇంతవరకు ఏ చార్జిషీట్‌లోనూ లేదని ఆరోపించారు. జగన్‌ను రెండు సంవత్సరాలు నోరు తెరచి ఒక్క మాట మాట్లడలేదని, కోటరీ కారణం గా జరిగిన అవమానాలతో పార్టీ నుంచి బయటక వచ్చానని మరోసారి లేఖలో గుర్తు చేశారు. పార్టీ పెడతా నేంటే తనను విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. నేరుగా గెలి చేందుకే ప్రజాస్వామ్యబద్దంగా యుద్ధం చేస్తానని, అప్పట్లో ప్రభుత్వాన్ని, ఇప్పుడు పార్టీని కబ్జాచేసి జగన్‌ను రోజు



మోసం చేస్తూ కోవర్ట్ రాజకీయం చేయడం చేత కాదని విజయ సాయిరెడ్డి వెల్లడించారు. జగన్‌ను నమ్మక ద్రోహం చేయలేదు. చేయను. పార్టీలో ఉండి ఎవరు కోవర్టుగా పనిచేస్తున్నారో? ఎవరు నమ్మక ద్రోహం చేస్తున్నారో వైసీపీ కార్యకర్తలు, అభిమానులు ఆలాలోచన చేసుకోవాలని సూచించారు.

# యానాం రేవులో భారీ ధర పలికిన పులసలు

### 1.3 కిలోలకు రూ.31,500 ధర

**ఉభయ గోదావరి జిల్లాల్లో పులస చేపల సీజన్ మొదలైంది. తాజాగా మత్స్యకారుల వలకు చిక్కిన రెండు పులస చేపలు వేలంలో రికార్డు ధర పలికాయి. యానాం రేవులో జరిగిన వేలం పాటలో ఈ రెండు చేపల ను కలిపి ఓ మహిళ ఏకంగా రూ.31,500కు కొను గోలు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మత్స్యకారులకు 1.3 కేజీల బరువున్న రెండు పులస చేపలు చిక్కాయి. వాటికి నిర్వహించిన వేలంలో మత్స్యకార మహిళ పార్వతి పా ల్గొన్నారు. ఒక చేపను రూ. 24,000 కు, మరో చేపను రూ.7,500 కు మొత్తం రూ.31,500కు ఆమె దక్కించు కున్నారు.**

**యానాం :** ఉభయ గోదావరి జిల్లాల్లో పులస చేపల సీజన్ మొదలైంది. తాజాగా మత్స్యకారుల వలకు చిక్కిన రెండు పులస చేపలు వేలంలో రికార్డు ధర పలికాయి. యానాం రేవులో జరిగిన వేలంపాటలో ఈ రెండు చేపల ను కలిపి ఓ మహిళ ఏకంగా రూ.31,500కు కొను గోలు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మత్స్యకారులకు 1.3 కేజీల బరువున్న రెండు పులస చేపలు చిక్కాయి. వాటికి నిర్వహించిన వేలంలో మత్స్యకార మహిళ పార్వతి పా ల్గొన్నారు. ఒక చేపను రూ. 24,000 కు, మరో చేపను రూ.7,500 కు మొత్తం రూ.31,500కు ఆమె దక్కించు కున్నారు.కాగా ఈ ఏడాది మగ పులసకు ఇంత భారీ ధర పలకడం ఇదే తొలిసారని స్థానిక మత్స్య కారులు చెబుతున్నారు. నెల రోజుల క్రితం దొరికిన 1.250 కేజీల పులస రూ.14,000 పలికింది. ఈ ఏడాది వా తావరణ మార్పుల కారణంగా పులసల లభ్యత గణనీ యంగా తగ్గింది. ఎల్‌నినో ప్రభావంతో గోదావరికి వర దలు ఆలస్యం కావడమే ఇందుకు ప్రధాన కారణం. సాధారణంగా జూలై, ఆగస్టు నెలల్లో గోదావరికి ఎర్ర నీరు వచ్చినప్పుడు పులసల రాక మొదలవుతుంది. కానీ ఈసారి వరదలు ఆలస్యం కావడంతో చేపలు చాలా తక్కువగా వలకు చిక్కుతున్నాయి. దాంతో వీటికి డి మా ండ్ పెరిగి వేలంలో భారీ ధరలు పలుకుతున్నాయి. సముద్రంలో ఉండే ఇలస చేప, గుడ్లు పెట్టేందుకు గోదా



వరి ప్రవాహానికి ఎదురీదుతుంది. ఈ క్రమంలోనే అది పులసగా మారుతుంది. దీని రుచి అద్భుతంగా ఉండటం తో తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు పులస కోసం గోదావరి జిల్లాలకు వస్తుంటారు. అరుదుగా దొరకడం, అమోఘమైన రుచి కారణం గానే దీనికి ఇంతటి డిమాండ్ ఏర్పడింది.

# తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చుకుంటాం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**జనోదయ,హైదరాబాద్, ఆగస్టు 29**

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు (కేకే) నేతృత్వంలో కమిటీ ప్రతినిధి బృందం శనివారం జూబ్లీహిల్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సుదీర్ఘంగా సమావేశ మైంది. ఈ కీలక సమావేశంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎమ్. కోదండరామ్, కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు మోతె శోభన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్ పాల్గొన్నారు. ఇటీవల అమరవీరుల స్మారక చిహ్నం (అమ రదీపం) వేదికగా 13,000 మందికి పైగా ఉద్యమ కారులు, వివిధ జేఏసీలు, ప్రజాసంఘాలు, కవులు, కళా కారులు, మహిళా ఉద్యమకారులతో నిర్వహించిన విస్తృ త స్థాయి సంప్రదింపుల వివరాలను, ఉద్యమకారుల వర్గీ కరణ ముసాయిదా.. వారు సమర్పించిన ప్రధాన విజ్ఞ ప్తుల నివేదికను కమిటీ ముఖ్యమంత్రికి సమర్పించి సమ గ్రంగా వివరించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పం దిస్తూ.. స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణాలను, భవిష్య త్తును పణంగా పెట్టిన తెలంగాణ ఉద్యమకారుల రుణం తీర్చు కోవడం, వారి కుటుంబాలకు సేవ చేయడం ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ముఖ్యమంత్రి పునరు



ద్ఘాటించారు. ఉద్యమకారుల గుర్తింపు, సంక్షేమ కసర త్తును ఎక్కడా ఆలస్యం చేయకుండా, అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని కమిటీకి సూచించారు.

**కమిటీకి పూర్తి సహకారం అందించాలని అధికారులకు ఆదేశాలు..**

సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వి. శేషాద్రి, కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, వి.పి. గౌతమ్,ఎస్. శ్రీధర్, ఓఎస్డీలు, ఇతర ఉన్నతాధి కారులకు..ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియకు సంబం ధించిన అధికారిక వెబ్‌సైట్ పోర్టల్ రూపకల్పన, డిజిటల్ దరఖాస్తుల స్వీకరణ, జిల్లాల వారీ సమన్వయం, అవ సరమైన పరిపాలనాపరమైన వనరుల కల్పనలో కమిటీకి పూర్తి స్థాయిలో అధికారిక సహకారాన్ని అందించాలని సీఎం ఆదేశించారు.

**ముఖ్యమంత్రికి కమిటీ కృతజ్ఞతలు**

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ జీవో నెం. 679 ద్వారా కమిటీని ఏర్పాటు చేయడమే కాకుండా.. ఉద్యమకారుల ప్రధాన డిమాండ్లైన 250 గజాల నివాస స్థలాలు, ఆసరా పెన్షన్, హెల్త్ కార్డ్స్, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, ఉద్యోగులకు గౌరవ గుర్తింపు తదితర అంశాలపై ఎంతో సానుకూలంగా స్పందించినందుకు ముఖ్యమంత్రికి చైర్మన్ కేకే, కోదండరామ్, శోభన్ రెడ్డి, రాములు నాయక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### సీజనల్ వ్యాధులను

# తేలికగా తీసుకోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షలు, చికిత్స అందించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో మందులు, టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఐఎల్ఐ, స్వైన్‌ఫ్లూ కేసులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఐఎల్ఐ కేసులపై రోజువారీగా పర్యవేక్షించాలని రాజనర్సింహ తెలిపారు. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో సీజనల్ ఇన్‌ఫ్లూయెంజా పూర్తిగా నియంత్రణలోనే ఉందని మంత్రికి అధికారులు వివరించారు. దోమల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నిల్వ నీటి తొలగింపు, లార్వా నిర్మూలన, ఫాగింగ్ కొనసాగించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కంటే.. ముందస్తు నివారణే లక్ష్యమన్నారు. ప్రతి జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల కేసులను ఏమాత్రం తేలికగా తీసుకోవద్దని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు.

### సలాబత్పూర్ అంజన్న స్వామి ఆలయానికి

# భక్తుల పాదయాత్ర



**జీవగడ్డ : మద్నూర్ :**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో సలాబత్పూర్ ఆలయం వద్దకు శ్రావణమాసం మూడవ శనివారం సందర్భంగా భక్తులు మూడు రాష్ట్రాల సరిహద్దులో గల మద్నూర్ మండలంలోని సలాబత్పూర్ ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తులు శనివారం భారీ సంఖ్యలో పాదయాత్రతో చేరుకున్నారు. జుక్కల్ మండలంలోని మాదాపూర్ హంగర్గా గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు భజన కీర్తనలతో దాదాపుగా 25 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టడంతో ఆంజనేయస్వామి ఆలయం భక్తుల సందడితో కిక్కిరిసిపోయింది. అన్నదానాలతో ఆలయ ఆవరణం భక్తులతో సందడిగా కనిపించింది. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ అధికారులు భక్తుల సహాయార్థం ముమ్మర ఏర్పాట్లు చేశారు.

# డివిజన్‌లో యాంటీ లార్వాస్ స్ప్రే

### కార్పొరేటర్ నెలకంటి రాము



**జీవగడ్డ : గోదావరిఖని, ఆగస్టు, 29.**

రామగుండం కార్పొరేషన్ 38వ, డివిజన్‌లో ప్రజల ఆరోగ్య భద్రత దృశ్య ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ ఇంటి ఆవరణలలో దోమల నివారణకై మరియు ఖాళీ ప్రదేశాలలో యాంటీ లార్వాస్ స్ప్రే చేపించిన కార్పొరేటర్ నెలకంటి రాము ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ చొరవతో డివిజన్‌ని ఆరోగ్యంవంత డివిజన్‌గా మార్చడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు చెత్తాచెదారం నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకుంటూ దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు దోమల వల్ల అనారోగ్యాల బారిన పడకుండా జరిగింది ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని సందర్భంగా కోరారు కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ సాయి కృష, శానిటేషన్ సూపర్వైజర్ యూసఫ్ ,కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు, దాసరి దుర్గారాజ్, బొంత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘ భవనాలు పూర్తి చేస్తాం

### అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

### దట్నూర్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ

**తెలంగాణ జీవగడ్డ : గొల్లపల్లి**

జగిత్యాల జిల్లాలో మిగిలిపోయిన అంబేద్కర్ సంఘ భవనాలు పూర్తి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దట్నూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేద ప్రజల సంక్షేమం జరిగిందని, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆలోచనతో దేశంలో ఇందిరమ్మ వాడలు లేని గ్రామాలు లేవని మంత్రి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం సంక్షేమ శాఖకు బాకీ ఉన్న వఃద కోట్లు విడుదల చేసినట్లు మంత్రి వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలతో సంక్షేమ హాస్టళ్లలో పదవ తరగతి విద్యార్థులకు 99 శాతం ఉత్తీర్ణత సాధించారని మంత్రి వివరించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా యువతకు ఉన్నత విద్య చదువుకోవడానికి విదేశాల్లో ఉద్యోగ అవకాశాల కోసం శిక్షణ ఇస్తామని,ధర్మపురి నియోజక వర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విద్యను అందించడానికి ధర్మపురి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని ధర్మపురిలో డిగ్రీ కళాశాల మంజూరు చేయించామని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెక్కం గంగారాం, గొల్లపల్లి మండలంలోని వివిధ



గ్రామాల సర్పం చులు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.